

# విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 20 జూన్ 2025 | 8 పేజీలు


## యోగా డేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర -ప్రొద్దుటూరు:** 21వ తేదిన శనివారం నాడు ఉదయం 6:30నిమిషాలకు విశాఖపట్నం నందు జరుగు యోగాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరౌతున్నారని, యోగాలు మన జీవన విధానములు మనకు చేయుచున్న అన్ని పనులతో పాటు యోగాను అభ్యసించుటకు పట్టణంలో 3ప్రాంతాలలో యోగాను నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్, నామా ఎరుకలయ్య ఆశ్రమం ప్రాంతాలలో ఉదయం 6:30నిమిషాల నుండి 8గంటల వరకు యోగాను నిర్వహించడం జరుగుతుందని కావున ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు తప్పక ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కోరారు. అదేవిధంగా కూటమి పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ టీటీడీ కళ్యాణ మండపంలో హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వాలి
- ఆశా కార్యకర్తలకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిణి పిలుపు

**విశాలాంధ్ర-కడప రూరల్:** నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జూలై 9వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారము స్థానిక ఏఐటీయూసీకడప జిల్లా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి. సుభాషిణి మాట్లాడుతూకేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో అనేక పోరాటాల్లో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రాణ త్యాగాలు చేసిసాధించుకున్న లేబర్ కోడ్‌ల స్థానంలో

# కుట్టు..ఉపాధికో మెట్టు

**- 90 రోజులు ఉచిత శిక్షణ - 75 శాతం హాజరు ఉంటే మిషన్ - మున్సిపల్ కమిషనర్ శేషఫణి**

**విశాలాంధ్ర-యర్రగుంట్ల:** మహిళా సాధికారత, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. గతంలో కార్పొరేషన్ ఫండ్స్‌తో స్వచ్ఛంద సంస్థలు కుట్టు శిక్షణ అందించేవి. ఇప్పుడు అలాకాకుండా ప్రభుత్వమే వీటిని అమలు చేస్తోంది. బీసీ సంక్షేమ శాఖ ద్వారా గ్రామీణ పట్టణ మహిళలకు ఇప్పటికే శిక్షణ అందిస్తోంది. ఆపై ఇంటి వద్దే నేరుగా ఆదాయ మార్గాలు పెంచుకునేలా చర్యలు తీసుకుంది. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నారు.

**90 రోజులు ఉచిత శిక్షణ**

మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రస్తుతం గిరాకీ ఉన్న టైలరింగ్‌పై బీసీ సంక్షేమశాఖ 90రోజుల శిక్షణ అందిస్తోంది. కడప జిల్లాలో 25 శిక్షణా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే 5 కేంద్రాలు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పురపాలికలో 2, ఎర్రగుంట్ల పురపాలికలో 2, మండల కేంద్రమైన కొండాపురంలో ఒకటి చొప్పున ఈ కేంద్రాలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి చొరవతో ప్రారంభమయ్యాయి. ఎర్రగుంట్లలోని రెండు కేంద్రాల్లో మొదటి విడతగా 280 మందికి శిక్షన ఇస్తున్నారు. ఒక్కో కేంద్రంలో ఉదయం 70మంది సాయంత్రం 70 మంది విడతల వారీగా శిక్షణ పొందుతున్నారు.

### 75 శాతం హాజరు ఉంటే మిషన్

**- కమిషనర్ శేషఫణి**

మహిళలు మొత్తం 90రోజుల్లో 68రోజుల పాటు శిక్షణకు హాజరైతే వారికి ప్రభుత్వం నేరుగా కుట్టుమిషన్ అందించేలా చర్యలు తీసుకుంది. ప్రతి మహిళ తమ శిక్షణ పూర్తి చేసుకొని మిషన్‌తో ఇంటికి చేరుకొని ఉపాధి పొందే వెసులుబాటు కల్పించింది. దీని వలన ఆర్థిక స్తోమత లేని వారికి లబ్ది చేకూరనుంది. కుట్టు శిక్షణా కేంద్రాలు బాగా నడుస్తున్నాయని మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందని మున్సిపల్ కమిషనర్ శేషఫణి చెబుతున్నారు. నిత్యం కేంద్రాలను పర్యవేక్షిస్తున్న శేషఫణి ఇలా అంటున్నారు. వారికి శిక్షకులు సూచనలు అందిస్తున్నారు. 75శాతం హాజరు ఉంటే వారందరికీ ప్రభుత్వం మిషన్లు అందించనుంది.

## ప్రజలపై.. దోమల దండయాత్ర.!

- మున్సిపాలిటీలో పత్తాలేని ఫాగింగ్
- విష జ్వరాల బారిన పడుతున్న వైనం
- చర్యలు తీసుకోవాలంటూ పట్టణ ప్రజలు వేడుకలు

**విశాలాంధ్ర-రాజంపేట**

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పట్టణ ప్రజానికంపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో ప్రజలు దోమకాటుకు గురై విష జ్వరాల బారిన పడుతున్నారు. సాయంత్రం ఆరు గంటల అయిందంటే చాలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. దోమలు ముకుమ్మడిగా దాడి చేస్తున్నాయి.ఖాళీ స్థలాలు.. పేరుకుపోయిన చెత్తాచెదారం.. డ్రైనేజీ కాలవలు వాటి పున పునరుత్పత్తికి కేంద్రాలుగా తయారయ్యాయి. దీంతో డ్రైనేజీ కాలవలు దోమలకు ఆవాసాలుగా తయారయ్యాయి. తద్వారా డెంగు, మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. నగరంలో దోమల నివారణలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం.. యాంటీ లార్వా ఆపరేషన్లు ఫాగింగ్ ఊసే లేదు.పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే! అధికారుల చర్యలు కాగితాలలో కనిపిస్తున్నాయే గాని కార్యరూపం దాల్చడం లేదని పట్టణ ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



రాజంపేట పట్టణంలో రాత్రి వేళల్లో దోమలు భయపెట్టేస్తున్నాయి. సాయం త్రం 6గంటలు అయిందంటే చాలు ముసు రుకుంటున్నాయి. దోమల బెడద రోజురోజుకు తీవ్రమవుతుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి నిర్వహణకు ఎంతో ఖర్చు చేస్తున్నామని మున్సిపల్ అధికా రులు చెబుతున్న..అవి కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో కాదు, దోమల నివారణకు అధికారులు చిత్తశుద్ధితో కార్యచరణ అమలు చేయకపోవడమే ఇందుకు కారణం. దోమల మురికి కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో లార్వాలు చనిపోయేందుకు ప్రతివారం బైటెక్సు, మాలాదియన్ రసాయనాలు చేయాలి. లార్వాలు తినే గుంబూసియా చేపలు మురికి కాలువలో వదలాల్సి ఉండగా.. నగర పాలక సంస్థ అధికారులు ఆ మాటే మరిచారు. మురుగు కాలువల్లో ఎం ఎల్ ఆయిల్ బాల్స్ వేయాల్సి ఉన్న.. ఎక్కడ ఆదిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఫాగింగ్ చేయాల్సి ఉన్నా.. తూతూ మంత్రంగా చేస్తున్నారు.

**అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధానంగా గ్రంథాలయం వద్ద, బిగ్ బజార్ వద్ద డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారయింది. కాలువల్లో

## యోగాంధ్ర నిర్వహణపై కలెక్టర్‌ను అభినందించిన సీఎం

**విశాలాంధ్ర-రాయచోటి:** యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరిని, జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. గురువారం సాయంత్రం ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే యోగాంధ్ర 2025 కార్యక్రమంపై ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

**21న యోగాంధ్ర నిర్వహణకు సిద్ధంగా ఉండాలి**

ఈనెల 21న రాయచోటిలో, జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అధికారులతో యోగాంధ్రపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

## గురుకులం పాఠశాల పనులు పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని తోట్లపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ఇటీవల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండల పరిధిలోని తొట్లపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను సందర్శించిన ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం కొరకు జరుగుతున్న పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో అందులో భాగంగానే బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులను అక్కడ చేర్పేందుకు నూతనంగా నిర్మించిన పాఠశాలలో ఇంకా కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నందున, ఈ పనులన్నీ 15 రోజుల లోపల పూర్తి చేసి మౌలిక వసతులు ఏర్పాటు చేయవలెననీ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించడం జరిగింది. దీంతో గురువారం పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు, బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ సిబ్బంది గురుకులానికి వెళ్లే నూతన రోడ్డు ఏర్పాటుకి అంచనాలు సిద్ధం చేసేందుకు ఇవాళ పాఠశాలను మరొక్కసారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్, డిప్యూటీ ఇంజనీర్ మధు, డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా శ్రీనివాసులు నాయక్

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె మండల ఆర్ఐగా బుక్కెశ్రీనివాసులు నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈయన రాయచోటి కలెక్టరేట్‌లో పనిచేస్తూ సుండు పల్లెకు డిప్యూటేషన్ పై వెళ్లారు. సుండుపల్లి మండలంలో పనిచేస్తూ తిరిగి డిప్టేషన్ పై సంబేపల్లికు వచ్చారు. సంబేపల్లె ఆర్ఐగా పనిచేసిన రవికుమార్ బదిలీలలో భాగంగా ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడు తూ ప్రజలకు అందు బాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్య లు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మైనారిటీనేతను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణానికి చెందిన మైనారిటీనేత హాజీ బేపారి బషీర్ ఖాన్ ను గురువారం మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి పరామర్శించారు. వారి కుమారుడు బేపారి మహమ్మద్ ఖాన్ తో ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. అయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాషా, తఫీమ్ హబీబ్, అసాద్, జబీవుల్లా, సూరం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై.. దోమల దండయాత్ర.!

మొదటి పేజీ తరువాయి

ఎక్కడెక్కడ నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.చాలా కాలువల్లో కాలువ పూడికతో నిండి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. కాలం గడుస్తున్న కొద్ది వివిధ శాఖల నిర్లక్ష్యం..ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వంటి అనేక కారణాలు ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి. సీజనల్‌గా మాత్రమే కనిపించే దోమలు.. ఇప్పుడు సీజన్‌తో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి. ఎన్నడూ లేని పరిస్థితుల కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న దోమలు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఎనాఫిలిస్, క్యూలెక్స్ వంటి దోమలు పగటిపూట ఇళ్లల్లోనే మకాం వేసి రాత్రి వేళల్లో స్వైర వ్యవహారం చేస్తున్నడంతో జనాలు వ్యాధుల బారిన పడుతున్నారు.

**అన్ని మార్గాల్లోనూ..**

దోమలను శాశ్వతంగా వదిలించుకోవడం అంత సులభం కాకపోవడంతో తాత్కాలిక ఉపశమనానికి పెట్టే ఖర్చు తెలియకుండానే లక్షల్లో చేరిపోతుంది. అటు దోమల సైతం ప్రజలు చేస్తున్న నివారణ చర్యలను దీటుగానే ఎదుర్కొంటున్నాయి. ఇందుకు ప్రజలు కాయిల్స్ ప్రయోగించడం, అవి పనిచేయకపోవడంతో లిక్విడ్, మస్కిటో బాట్స్ వాడకం పెంచారు.ఇలా నగరంలో ఒక్కో కుటుంబం దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రతి నెలా డబ్బులు ఖర్చు పెడుతున్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి

తిరిగి పాత కార్మిక చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ కంపెనీలకు లాభాలు దోచి పెట్టేందుకు కార్మిక చట్టాల్లో మార్పులు, పనిగంటల పెంపు విధానం దుర్మార్గమని అన్నారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గానికి తీరని నష్టదాయకమన్నారు. సమ్మె చేసే హక్కు ,యూనియన్ పెట్టుకునే హక్కు ఉద్యోగ భద్రత, ఆహార భద్రత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన భావ ప్రకటన స్వేచ్ఛ ,సభలు, సమావేశాలు పెట్టుకునే హక్కు వాక్ స్వాతంత్రం వంటి చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి అందులో పని చేస్తున్న ఉద్యోగులకు జీవనోపాధిని కల్పించాల్సింది పోయి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకం పెట్టడం దుర్మార్గం అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా గత పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభలో మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగుల గా గుర్తిస్తామని చేసిన ప్రకటన పై మాట నిలబెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనుటకు 23వ తేదీ అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు ఆయా జిల్లాల ఏఐటీయూసీ నాయకత్వాలతో కలిసి సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు టి.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయండి

**- డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

విశాలాంధ్ర-అట్లూరు: అంతర్జాతీయ యోగా డే దినోత్సవాన్ని కడప జిల్లా మరియు బద్వేల్ నియోజకవర్గం లో ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులందరూ విజయవంతం చేయాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన విశాఖ సాగర తీరాన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విదేశీ ప్రతినిధులు పలువురు హాజరవుతున్న నేపథ్యంలో భారీగా అందరూ తరలివచ్చి విశాఖలో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని, యోగా వలన ఆరోగ్యాన్ని, బలాన్ని పెంచే ఒక గొప్ప ప్రక్రియగా భావించాలని, ప్రతి ఒక్కరూ సభకు వచ్చేసి విజయవంతం చేయాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

## పోలీసుల పేరుతో దోపిడీకి యత్నం

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని బొందలకుంట గ్రామం వద్ద నారాయణ స్వామి అనే అతని ని పోలీసులం అని చెప్పి గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీకి ప్రయత్నించినా సంఘటన గురువారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ముద్దనూరు నుండి బొందలకుంట గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మేము పోలీసులం అని చెప్పి ని వద్ద గంజాయి ఉంది మాకు సమాచారం వచ్చింది అని అతని వద్ద దోపిడీకి ప్రయత్నించారు. అతని వద్ద ఎటువంటి నగదు కానీ, బంగారు చైను కానీ లేకపోవడంతో వదిలేసారని బాధితుడు తెలిపారు. గతంలో కూడా అదే గ్రామానికి చెందిన ఒక భార్య, భర్త వద్ద ఇలాగే మేము పోలీస్ వాళ్లము అని చెప్పి బంగారు నగలు దోపిడీ చేశారు. మండలంలో చోరీలు ఎక్కువ జరుగుతుండంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కావున పోలీసులు తగిన చర్యలు తీసుకొని దొంగతనాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కమ్మేస్తున్న కంపచెట్లు
## తరచూ ప్రమాదాలు

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక కొత్తకొట్టాలా వీధిలో కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్ నుంచి బైకులు, ఆటోలపై నిత్యం ప్రజలు తిరుగుతుంటారు. ఈ క్రమంలో రోడ్ కి ఇరువైపుల కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. రోడ్డుపై కూడా ముళ్లపొదలు రోడ్డు అడ్డంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పాటు రెండు వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎదురుగా వచ్చే వాహనం వెళ్లేందుకు ప్రయ త్నం చేస్తే ముళ్ల కంప గీరుకుపోయి ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ఎదురుగా కారువచ్చినా దారి ఇవ్వలేని పరిస్థితులు ఉండ డంతో ఒక్కోసారి వాహనదారులు గొడవలకు దిగుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ముళ్లపొదలను తొలగించాలని కోరతున్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర-రాయచోటి: విజయవాడ నగరంలో బుధవారం జరిగిన ఘటనలో ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేసిన దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ అన్నమయ్య జిల్లా ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థల పక్షాన పనిచేస్తూ, ప్రభుత్వ విద్య వ్యవస్థను కుదించే విధానాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన మంత్రి, కార్పొరేట్ విద్యాసంస్థలకు తలపాగా కట్టారని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా గళమెత్తి, విద్యా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేయడమే కాకుండా, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నందుకే, పోలీసులు ఉపయోగించి ఉద్యమాన్ని అణిచివేత చర్యలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల లాఠీచార్జ్ చర్యను తక్షణమే ఖండించి, బాధ్యులైన పాఠశాలల యాజమాన్యంపై, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్, దినేష్, నారాయణ, రెడ్డి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులంలో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సంబేపల్లె: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సూచన మేరకు మండలంలోని నారాయణరెడ్డిపల్లి ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారమైంది. గురువారం నూతన బోరును మంత్రి సోదరుడు, టీడీపీ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విద్యార్థుల అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి తక్షణమే చర్య తీసుకుని కొత్త బోరును వేయించి, విద్యార్థుల నీటి అవసరాలను తీర్చారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల ఎప్పుడూ బాధ్యతతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని మరోసారి నిరూపించిందన్నారు. అనంతరం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమందికి 13 వేల రూపాయలు తల్లికి వందనం కింద విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలో జమ చేశామన్నారు. నీటి సమస్య తీర్చినందుకు విద్యార్థులు మంత్రి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.


## కావలెను

గుర్రంకొండ132/33 కె.వి సబ్ స్టేషన్ ఏపీ ట్రాన్స్కో యందు స్కిల్డ్ వర్కర్ పనిచేయుటకు ఐటిఐ ఎలక్ట్రిషన్ నందు 50 శాతం మార్కులు కలిగిన బిసిడి అభ్యర్థి కావలెను. వయసు 18 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరములోపు కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోగా క్రింది నెంబర్కు సర్టిఫికెట్లతో సంప్రదించగలరు.

జి.భాస్కర్‌రెడ్డి, కాంట్రాక్టర్ మొబైల్ నెంబర్: 9703732540.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే ప్రధమ కర్తవ్యం: ఇన్‌చార్జి ధ్రువ

**విశాలాంధ్ర-పులివెందుల:** దేశ వ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల పరిణామాల నేపధ్యంలో కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌ను ప్రధాని చేయడమే తమ ముందున్న ప్రధమ కర్తవ్యమని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించేంది ఒక్క కాంగ్రెస్‌పార్టీనే అన్నారు. రాజ్యాంగ విలువలు తెలిసిన పార్టీ కూడా కాంగ్రెస్సే అన్నారు. అందుకే దేశ ప్రజలు కాంగ్రెస్‌పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలన్న ఆకాంక్షిస్తున్నారన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ నిత్యాసరాల వస్తువులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. సామాన్యులు కొనలేని పరిస్థితి ఉందన్నారు. దేశ సంక్షేమం, దేశ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రాబోవు ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ అటు రాష్ట్రంలోనూ ఇటు జిల్లాలో బలమైన శక్తిగా ఎదిగేందుకు సమష్టిగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వేంపల్లి, చక్రాయపేట, వేముల మండలాల కాంగ్రెస్ ఇన్‌చార్జిలు రామకృష్ణ, రామాంజనేయులురెడ్డి, వెంకటేస్, నాయకులు ఖాదర్, బాషా, చక్రి, అక్షిత్, విజయ్, వేమయ్య,, ఎన్ఎస్‌యుఐ నాయకులు చందు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులపై సర్వే

**విశాలాంధ్ర-పులివెందుల:** సింహాద్రిపురం మండలం లోమడ గ్రామ సచివాలయ పరిధిలోని లోమడ గ్రామంతో పాటు కడపనాగయ్యపల్లి, కాంబల్లి గ్రామాలలో దీర్ఘకాలిక వ్యాధులైన బిపి షుగర్ క్యాన్సర్‌లపై గురువారం సర్వే నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగ బృందం డాక్టర్ సురేష్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ నేతృత్వంలో 8 మంది డాక్టర్ల బృందం పరిశీలన చేశారు. ఇందులో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులైన డాక్టర్ లక్ష్మీకర్, డాక్టర్ విజయ్, డాక్టర్ రాహుల్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ నరసింహ, డాక్టర్ శోభ, డాక్టర్ యుకేష్, డాక్టర్ సౌగందిక ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జి స్రవంతి, డాక్టర్ వై ప్రత్యూష, మరియు వైద్య సిబ్బంది సహకరించారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

**విశాలాంధ్ర-వాల్మీకిపురం:** ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని ఉర్దూ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందని మసీదు ముతవల్లి, విశ్రాంత హెచ్‌ఎం నజీర్ పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు బృందంగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా యూనిఫామ్ దుస్తులు, బెల్ట్, షూలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నని బియ్యంతో కూడిన నాణ్యమైన భోజనం, కోడిగుడ్డు, చిక్కిలు, విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖమృన్నిస, రిజ్వానా బేగం, మసీదు ఇమామ్లు సుహేల్, ఇర్ఫాన్, సల్మ, తహసీన్, నసీమా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**విశాలాంధ్ర-వాల్మీకిపురం:** చింతపర్తి గ్రామం హరిజనవాడకు చెందిన సదుం రమణ, మంగమ్మ దంపతులకు చింతపర్తి టిడిపి సభ్యులు తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయబడింది. ఆ దంపతులు స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది, ఇందులో షేక్ జమీరుద్దీన్, అలీ, ఎస్ ఆర్ శ్రీనివాసులు, కాకర్ల మహేష్, ట్రాక్టర్ శ్రీనివాసులు, కోటపల్లి బాబు రెడ్డి, గుర్రప్పన్న, నక్క నరసింహులు, కేవీ ప్రసాద్ అన్న, ఎల్లారెడ్డి, రామాంజులు, ఆబిద్ భాయ్, నాలుగో వార్డ్ హరి, శంకరన్న మెంబర్, గోవిందరాజుపురం శీను పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఏడి బాధ్యతల స్వీకరణ

**విశాలాంధ్ర-వాల్మీకిపురం:** వాల్మీకిపురం పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి బదిలీపై తిరిగి వాల్మీకిపురం మండలానికి ఏడిగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తాటికొండపల్లి పంచాయతీ టీడీపీ యూత్ నాయకులు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసినవారు. ఆకుల రమణ చీకటి పల్లి ప్రసాద్ కుమార్ బాలే శేఖర, లంకపల్లి సుందరనాయుడు, బొబ్బన్నగారిరెడ్డి శేఖర్, ఆవుల జయకుమార్, వీళ్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## రైలు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

**విశాలాంధ్ర-వాల్మీకిపురం:** మండలంలోని చింతలవారిపల్లి గ్రామానికి చెందిన కుడుము బుజ్జమ్మ 80సంవత్సరాలు అనే ఆమెకి మతిస్థిమితం సరిగాలేదు. ఆమె భర్త ఒక్కగానొక్క కూతురు కూడా చాలా రోజుల క్రితం చనిపోవడంతో ఆమెను ఆమె అల్లుడు ఆమెను పోషించుకుంటున్నాడు. ఆమెకి మతిస్థిమితం సరిగా లేని కారణంగా ఆమేను తన అల్లుడు ఇంటిలోనే పెట్టి చూసుకుంటూ ఉండేవాడు, ఈరోజు అనగా 19- 06- 2025 వ తేదీ బొజ్జమను తన ఇంటి వద్దనే వదిలి ఆమె అల్లుడు వెంకటరమణ బంధువుల అంత్యక్రియల నిమిత్తం వేరే ఊరికి వెళ్లడంతో బొజ్జమ్మ చింతల వారి పల్లి గ్రామ సమీపన గల రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లినాది. ఉదయం. సుమారు 11 గంటల సమయంలో బుజ్జమ్మ ప్రమాదవశాత్తు పాకాల నుండి గుంటకల్ కి వెళ్లే ట్రైన్ కింద పడి నది. ఈ ప్రమాదంలో ఆమెకు రెండు కాళ్లు కట్ అయిపోయి చనిపోయింది.

## రాహుల్ ప్రధానమంత్రి కావడం చారిత్రక అవసరం: డాక్టర్ తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లి:** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు రాహల్ గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి చారిత్రిక అవసరమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ 55వ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం, రామ కృష్ణ, సుబ్రమణ్య శర్మ, రామాంజనేయ రెడ్డి, వెంకటేష్, ఉత్తన్న, జానకి రాం, మాబూ, రాఘవయ్య, వేమా రాజా, వేమయ్య, నాగరాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన సర్పంచ్ యనమల సుధాకర్

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌ని గురువారం సందర్శించిన సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోరుమామిళ్ల పరిస్థితులను వివరించారు. మహానాడు కార్యక్రమాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. మైదుకూరు డిఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వచ్చిన తర్వాత సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ఉందని ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులు గా విధి నిర్వహణ చాలా బాగా చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి భవిష్యత్తు మంచి విద్యతోనే సాధ్యం

**- జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి**

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** మన దగ్గర ఎంత సంపద ఉన్న దాని దొంగలించవచ్చు కానీ దొంగతనం చేయలేని సంపద ఒక విద్య మాత్రమే అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎస్ఓఎస్ వ్యవస్థాపకుడు శివారెడ్డి అన్నారు. జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడప స్థానిక ప్రకాష్ నగర్ లో గత మే 1వ తేదీ నుండి నిర్వహించిన సమ్మర్ ఎడ్యుకేషనల్ క్యాంప్-2025 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ క్యాంప్ ద్వారా చిన్నారులలో నుతన ఆలోచనలు, జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి కృషిచేసిన జేబివిఎస్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయిన ఎం అశోక్ మాట్లాడుతూ ఒక విద్యార్థి చదువుకుంటే ఒక తరాన్ని మార్చగలిగే శక్తి ఆ విద్యార్థికి వస్తుందని కావున విద్యను ఎవరు దూరం చేసుకోకుండా చిన్నపిల్లల నుండే విద్యను సరైన మార్గంలో అభ్యసించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలెంటెన్స్ సుబ్బయ్య, ప్రేమానందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విష్ణు, భాస్కర్, భవాని తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, లోకసభ సభ్యుడు, మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిమండలం సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయ జ్యోతి మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ 1970 జూన్ 19న ఢిల్లీలో జన్మించారు. బాల్యములోనే దేశ రాజకీయం, సమాజం పట్ల ఆసక్తి కనబరిచిన వారు, కెంబ్రిడ్జ్ మరియు హార్వర్డ్ వర్సిటీలలో ఉన్నత విద్యనభ్యసించారు. నెహ్రూ కుటుంబ వారసుడిగా కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థాన్ని అందించాలనే ఆత్మీయ లక్ష్యంతో రాజకీయ రంగంలో అడుగు పెట్టారన్నారు.ఆయన మాజీ ఏ.ఐ.సీ.సీ. అధ్యక్షుడిగా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం లోక్సభ సభ్యుడిగా సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారు. "భారత్ జోడో యాత్ర" ద్వారా దేశవ్యాప్తంగా పయనించి, మత సామరస్యం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం కోసం తన అంకితభావాన్ని చాటిచెప్పారు." రాహుల్ గాంధీ దేశానికి నూతన ఆశయాలను, విలువలను ప్రతిపాదించిన నాయకుడు. సామాన్యుల హక్కుల కోసం పోరాటం చేసే అంకితనేతా. ఆయన జన్మదినాన్ని సేవా దినంగా పాటించాలి" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్, పిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీక్ ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సంజయ్ కాంత, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, షేక్ నీలం, హమిద్, హరి ప్రసాద్, ముబారక్, సిద్ధిక్, గద్దే సునీత, గౌరీ దేవి, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఏవో మధుసూదన్‌రెడ్డికి సన్మానం

**విశాలాంధ్ర-తొండూరు:** తొండూరలో ఏవో మధుసూదన్‌రెడ్డికి గురువారం ఘన సన్మానం లభించింది. తొండూరు నుంచి ముద్దనూరు వ్యవసాయ కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా సిబ్బంది ఆధ్వర్యంలో ఈ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తనకు తొండూరు మండల రైతులు అందించిన సహకారం మరులేనని సన్మాన గ్రహిత ఏవో వెల్లడించారు. ఏవో రాజు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ ఎనీమియాపై అవగాహన

**విశాలాంధ్ర-వేంపల్లి:** వేంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజీవ్ కాలనీ, ఏపీ మైనారిటీ గురుకుల పాఠశాలలో సికిల్ ఎనీమియాపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వైద్యులు శాంతి, నిహారికలు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వారసత్వంగా వచ్చే ఎర్రరక్త కణాల రుగ్మత ఇది తల్లి దండ్రుల నుండి అనువంశికంగా సంక్రమిస్తుందన్నారు. సాధారణంగా ఎర్ర రక్త కణాలు గుండ్రముగా ఉంటాయి. సికిల్ సెల్ ఎనీమియా లో ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారము లో ఉంటాయి. సికిల్ సెల్ ఎనీమియా లక్షణాలు రక్త కణాల సంఖ్య తగ్గడం కళ్ళు పసుపురంగులో మారడం.తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది. అలసట, తరచుగా అంటువ్యాధులు. పెరుగుదల సమస్య. నిర్ధారణ గ్రామస్థాయి లో నూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఒక చుక్క రక్తం ఇవ్వడం ద్వారా వెనువెంటనే వ్యాధి నిర్ధారణ జరుగుతుందన్నారు. ఎవరు పరీక్ష చేయించుకోవాలి .0 నుండి 40 సం.. వున్న గిరిజనులు పరీక్షలు చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, వున్నిస బేగం, ఫక్రుద్దీన్, సుగుణమ్మ, స్టాఫ్ నర్స్ అరుణ, రమాదేవి, నాగస్వర్ణ, అంజన, పాల్గొన్నారు.

## పైసా ఖర్చులేని ఆరోగ్యం యోగాతో సాధ్యం

**విశాలాంధ్ర-పులివెందుల:** యోగా ద్వారా పైసా ఖర్చులేకుండా ఆరోగ్యం పొందవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. సింహాద్రిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం యోగా కార్యక్రమం నిర్వహించారు. తడాసన్, వక్రసం, ధర్మవరం నుంచి యోగా ట్రైనస్ నరసింహులు, 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం దినోత్సవం పురస్కరించుకుని ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామం, ధ్యానం, ఆధ్మాత్మికంతో పాటు యోగాసనాలు కూడా ఎంతో ముఖ్యవన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సతీష్ కన్నా, సైన్స్ టీచర్ సూర్యచంద్రారెడ్డి, మీసేవ లక్ష్మీనారాయణరెడ్డి, రాయలసీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జ్, సీనియర్ సాత్రికేయులు యాగంటి బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సత్యసాయి జిల్లా ధర్మవరం యోగ మాస్టర్ నరసింహులు, ఆంజనేయులు, గణేష్ చంద్ర, శ్రీరాములు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం: చైర్మన్

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని రంగంపల్లి గ్రామ వాస్తవ్యులు కువైట్ ప్రవాసాంధ్ర రెడ్డి అసోసియేషన్ నాయకులు జికె సుబ్బరామిరెడ్డి, చిట్వేల్ మండలంలోని నాగవరం వడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు అవలకుంట ఈశ్వరమ్మ, తురక మల్లయ్య ఆఖస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి హుటాహుటిన ఆయా గ్రామాలలోని మృతుల నివాసాలకు వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతులకు సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా మృతులకు రావాల్సిన పరిహారం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రూపానందరెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** నియోజకవర్గం పుల్లంపేట మండలం విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం వారి అధ్వర్యంలో ఎస్విడి సభా ప్రాంగణం నందు ప్రిన్సిపాల్ బాలాజీరాజు, విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మల్లు సుబ్బనరసారెడ్డి చేతుల మీదుగా దళవాయిపల్లికి చెందిన రూపనగుడి సెకా పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు ఉచితంగా విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేయడం మంచి ఉన్నతమైన కార్యక్రమం అన్నారు. నేటి యువత అనవసరమైన ఖర్చులు పెడుతూ చెడు వ్యసనాలకు బానిస అవుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారన్నారు. యువకులు అనవసరమైన ఖర్చులు మాని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించే విధంగా యువతలో మార్పు రావాలని కోరారు. డాక్టర్ మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవా దృక్పథం కలగాలన్నారు. ఉన్న దానిలోని ఉడత భక్తిగా పేదలకు సహాయం చేస్తే సంతృప్తిని ఇస్తుందన్నారు. ఉపాధ్యక్షులు వాహిద్, కోశాధికారి నరసింహులు, మాజీ ఉపాధ్యక్షులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు "శక్తి" యాప్ తప్పనిసరి

**విశాలాంధ్ర-రాజంపేట:** మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం శక్తి యాప్ ద్వారా వెంటనే ప్రమాద స్థలానికి చేరుకునేలా యాప్ ను రూపొందించాలని ఏఎస్ఐ ఖాసింపీరా తెలిపారు. గురువారం పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పి మనోజ్ హెగ్డే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం ఇలా పని చేస్తుందన్నారు. ప్రముఖంగా పోలీసు సిబ్బంది కళాశాలలు, మార్కెట్ రద్దీ ప్రదేశాలలో శక్తి టీమ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకునేలా చేస్తున్నారన్నారు. అత్యవసర సమయంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100,112 మరియు %బూబా% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. అంతే కాకుండా శక్తి వాట్సప్ నెంబర్ 7993485111 ను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సిబ్బంది కల్పన, రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

(ఫోటోనెట్)

**విశాలాంధ్ర-చెన్నూరు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సం పూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండాలని ఉద్దేశంతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, యోగపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాక ఈనెల 21న జరిగే యోగా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 9 సచివాలయాలు ఉన్నాయని ప్రతి సచివాలయ పరిధిలో తొమ్మిది ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండల వ్యాప్తంగా 9 సచివాలయాల పరిధిలో సుమారు 81 ప్రాంతాల్లో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి యోగా కేంద్రంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన కోరారు.

## యోగాంధ్ర పార్కింగ్ సదుపాయాలను పరిశీలించిన భూపేష్

**విశాలాంధ్ర-యర్రగుంట్ల:** ఈ నెల 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననున్న విషయం విదితమే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి పార్కింగ్ సదుపాయాలను గురువారం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం పార్కింగ్ అంశంపై మంత్రి నారాయణ నిర్వహించిన సమావేశంలో భూపేష్‌తో పాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు కూడా పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులకు న్యాయం

**- గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తూ ఆర్డీవో ఉత్తర్వులు**

**విశాలాంధ్ర-జమ్మలమడుగు:** కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో నివసిస్తున్న ఓ వృద్ధ దంపతులకు న్యాయం లభించింది. వయస్సు పై బడి, ఆశ్రయంతో తమ ఆస్తిని కుమా ర్తెలకు బహూకరించిన తరువాత దారుణంగా విస్మరించబడిన ఈ వృద్ధ దంపతుల వేదనకు జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. సాయి శ్రీ స్పందించారు. "వృద్ధుల సంరక్షణకు విఫలమైన వారిని చట్టం ఆదుకుంటుంది" అనే సందేశాన్ని అందిస్తూ, వారి ఐదుగురు కుమార్తెలకు అప్పగించిన ఆస్తి బదిలీ (గిఫ్ట్ డీడ్)ను సదరు ఆర్డీవో రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పు "మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్, 2007" చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం ఇవ్వబడింది. వివరాల్లోకి వెళితే ప్రొద్దుటూరుకు చెందిన మలేపాటి మోహన్ రావు (వయస్సు 86) మరియు ఆయన భార్య మలేపాటి గౌరమ్మ (వయస్సు 75) లు గతంలో స్వంతంగా స్వీట్స్ వ్యాపారం నడుపుతూ జీవించారు. వయోవృద్ధత, ఆరోగ్య సమస్యల కారణంగా వ్యాపారం సన్నగిల్లింది. తమ సంతానమైన ఐదుగురు కుమార్తెల పై నమ్మకంతో, రంగయ్యగారి సత్రం వీధిలో ఉన్న నివాస గృహాన్ని (డోర్ నెం. 18/437-ఏ) 2024 జూలై 23న నమోదు చేసిన డాక్యుమెంట్ నెం. 29419/2024 ద్వారా బహుమతిగా బదిలీ చేశారు. కానీ ఆస్తి బదిలీ అయిన వెంటనే, తమ కుమార్తెల ప్రవర్తన పూర్తిగా మారిపోయిందని మోహన్ రావు పేర్కొన్నారు.

జీవితాంతం సంరక్షణ కల్పిస్తామన్న మాటలు, హామీలు అన్నీ వృథా అయ్యాయి. వారికి తిండి, దుస్తులు, వైద్య సాయం వంటి కనీస అవసరాలు కూడా అందించక, పక్కవారిని, సేవా సంస్థల దయపై ఆధారపడే స్థితికి చేరుకున్నట్లు తెలిపిన ఆయన, చివరికి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నట్టు తెలిపారు. ఈ దంపతుల వేదనకు స్పందించిన జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. సాయి శ్రీ ఐదుగురు కుమార్తెలకు ఫిబ్రవరి 22, 2025న ఆర్డీవో కార్యాలయం లో హాజరు కావలసినదిగా నోటీసులు జారీ చేశారు. తదనంతరం మార్చి 12, మార్చి 29, ఏప్రిల్ 19 తేదీల్లో కూడా విచారణలు జరిపారు. అయితే ప్రతివాదులు పూర్తి స్థాయిలో విచారణలో హాజరు కాక, తమ సంరక్షణ బాధ్యతను నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదు. అయితే పిటిషన్ దారులు మాత్రం అసలు గిఫ్ట్ డీడ్, ఆధార్ కార్డులు, వైద్య పత్రాలు (ఆర్థరైటిస్, హై బిపి వంటి ఆరోగ్య సమస్యల రికార్డులు), పొరుగు వారి ప్రమాణాలు వంటి బలమైన ఆధారాలను సమర్పించారు. ఇది వాళ్లను పూర్తిగా విస్మరించినట్టు స్పష్టమైన నిర్ధారణ ఇచ్చింది.

**ఆర్డీవో ఇచ్చిన తుది ఉత్తర్వులు:**

1. గిఫ్ట్ డీడ్ రద్దు: డాక్యుమెంట్ నెం. 29419/2024, తేది 23.07.2024 న నమోదైన ఉపకారపు దస్తావేజును చెల్లదు అని ప్రకటించారు. ఆస్తి పునరుద్ధరించబడి మోహన్ రావు యాజమాన్యంలోకి వస్తుంది.
2. ఇల్లు ఖాళీ చేయాలని ఆదేశం: ఐదుగురు కుమార్తెలు 15రోజుల్లో ఆ ఇంటిని ఖాళీ చేసి మోహన్ రావు దంపతులకు అప్పగించాలి. దీని అమలును ప్రొద్దుటూరు తహసీల్దార్ పర్యవేక్షించాలి.
3. ఆస్తి రక్షణ: ఆస్తిపై ఎటువంటి విక్రయం, అద్దె, బదిలీ వంటి కార్యక్రమాలు చేయరాదు.
4. శిక్షా నిబంధనలు: ఈ ఉత్తర్వులు పాటించకపోతే, చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.5,000 జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
5. అపీలు అవకాశం: ఎవరైనా ఈ ఉత్తర్వుతో అసంతృప్తి చెందితే, జిల్లా కలెక్టర్ ముందు 30 రోజుల్లో అప్పీల్ దాఖలు చేయవచ్చు.

**సమాజానికి సందేశం**

ఈ తీర్పు, వృద్ధులను నిర్లక్ష్యం చేసే పిల్లలకు హెచ్చరిక. తల్లిదండ్రులను మోసం చేసి ఆస్తులు తీసుకుని వదిలేసే వారిని చట్టం ఉపేక్షించదన్న సంకేతాన్ని ఇచ్చింది. వృద్ధుల గౌరవం, సంక్షేమం రక్షించాల్సిన బాధ్యత సమాజం మొత్తానిదని ఈ నిర్ణయం పునరుద్ఘాటించింది.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-మైదుకూరు:** రామ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గం అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో గురువారం ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలను పల్లవోలులోని కాశినాయన వృద్ధాశ్రమంలో నిర్వహించుకోవడమైనది. ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రాణాలు అర్పించిన కుటుంబం నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాలు మైనారిటీలకు యువతకు ఆశాజ్యోతి గా వ్యవహరిస్తున్న తీరుపై క్రమక్రమంగా ఈ దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఆమోదిస్తున్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాల తీరు ఆయన అవలంబిస్తున్న రాజకీయ వైఖరి గమనిస్తే ఈ దేశంలోని పేదల బడుగు బలహీన వర్గాల మైనారిటీల నిరుద్యోగుల యువతి యువకుల గొంతుక అయి ఈ దేశాభివృద్ధి పైనే ఆయన మొగ్గు చూపుతున్నారు. ఈ దేశ సంపద కేవలం కొద్దిమంది బడా కార్పొరేట్ వ్యక్తుల వద్ద కేంద్రీకరిస్తుందని ఇది మోనోపోలీగా తయారై ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుందని అనునిత్యం ఆయన చెబుతున్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఆ విధంగా పాలన కొనసాగాలని పోరాడుతున్న రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు.

## హాజీ బేపారి బషీర్ ఖాన్‌ని పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు

**విశాలాంధ్ర-రాయచోటి:** రాయచోటి పట్టణంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయ నాయకులు హాజీ బేపారి బషీర్ ఖాన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి కుమారుడు మహమ్మద్ తో ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు. ఆయన వెంట మయాన ఇర్షాద్ ఖాన్, సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, అఫ్రోజ్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

**విశాలాంధ్ర- రాయచోటి:** ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అలాగే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నేతాజీ సర్కిల్ వద్ద మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ ఎస్సి. బిసి.ఎస్టి. మైనార్టీ హాస్టల్లో ఈ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. మెస్ ఛార్జీలు విడుదల చేయలేకపోతే హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు పోషక ఆహారం అందించలేక పోతున్నారని ఇప్పటికే గత 10 నెలలుగా హాస్టళ్లకు డబ్బులు ఖర్చు పెడుతున్నారని ఇప్పటికీ మెస్ చార్జీలు విడుదల కాలేకపోతే విద్యార్థులకు పోషక ఆహారం అందదని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెస్ చార్జీలు విడుదల చేయాలి. అలాగే ఖాళీగా ఉన్న హెచ్ డబ్ల్యూ ఓ. అర్హత కలిగిన వంట మనిషి, కమాటి, వాచ్మెన్ పోస్టు భర్తీ చేయాలి. ప్రతి విద్యార్థికి ట్రంకు పెట్టె, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో హాస్టల్లో చదివే విద్యార్థులకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని పూర్తిస్థాయిలో ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచినీరు కల్పించే విధంగా చూడాలన్నారు. గతం కంటే ఇప్పుడు హాస్టల్ విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా జిల్లాలో ఉన్నటువంటి ఎస్‌డబ్ల్యూఓ. ఏబిసిడబ్ల్యూ ఓ. హెచ్‌డబ్ల్యూఓతో కలిపి ఉన్నత అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడ విద్యార్థులకు ఇబ్బంది. కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో సన్నబియ్యంతో భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆర్ఎస్‌యు నాయకులు గురు మోహన్. సల్మాన్. కిరణ్. సుహేల్. ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య మాఫియాకు అడ్డుకట్టు వేయాలని అడిగితే ఏఐఎస్ఎఫ్ నాయకుల పైన అరెస్టులా?

- రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోకడప శ్రీ చైతన్య విద్యాసంస్థలో ఆందోళన

**విశాలాంధ్ర-కడప రూరల్:** రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వలరాజునాసర్ జి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ లపైన పోలీస్ దాడిని ఖండిస్తూ కడప నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ నగర అధ్యక్షులు అకిరా నందన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి శ్రీచైతన్య విద్యాసంస్థలు అడ్మిషన్స్, పుస్తకాలు, టై, బెల్ట్, షూస్, అంటూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు దాదాపు 90% పైగా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులవే ఉన్నాయన్నారు. ఇంకా ప్రభుత్వ విద్యాసంస్థలు ఎక్కడ అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఎంత ఫీజు ఉండాలా దాని ప్రకారమే వసూలు చేసే విధంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైతన్య విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే నారాయణ విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే ఎస్సార్ విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే భాష్యం విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే రాష్ట్రంలో ఏ విద్యాసంస్థలు తీసుకున్న కూడా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులవే అన్నారు.. ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటకీ కార్పొరేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అశోక్, రాజేష్, సాగర్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పడం చంద్రబాబు నాయుడుకు పరిపాటిగా మారింది

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

**విశాలాంధ్ర-జమ్మలమడుగు:** కడపలో జరిగిన మహానాడు వేదికగా కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జూన్ 12 లోపు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పి కడప జిల్లా ప్రజల మనోభావాలతో చెలగాటమాడడం, మాట తప్పడం పరపాటిగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ కడప ఉక్కు ఫ్యాక్టరీ పనులు చేపట్టలేదని, కేవలం ఎన్నికల సమయంలో మైలవరం మండలం ఎం.కంబాల దీన్నే సమీపంలో ఉక్కు పరిశ్రమకు భూమి పూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పై చిత్తశుద్ధి లేని వైకాపా, టిడిపి పార్టీలు రాయలసీమ ప్రాంత ప్రజల మనోభావాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి తలమాణికమైన ఉక్కు పరిశ్రమ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిని జిల్లాల వారీగా వీకేంద్రకరణ చేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. రాయలసీమ నీటి కొరత తీర్చాలంటే గోదావరి నది జలాలను కృష్ణ డెల్టాకు ఎత్తిపోయడానికి పట్టిసీమ ప్రాజెక్టు కట్టాలని గతంలో చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోదావరి నుండి బెడకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్టు కూడా రాయలసీమ ప్రాంతానికే అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు గాలేరి నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, రాజోలి ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారి విధానాలు మారుతున్నాయని అలా చేయడం ద్వారా వెనుకబడిన రాయలసీమ ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రాంతంలో వేల ఎకరాలు ఫ్యాక్టరీల ఏర్పాటు పేరుతో రైతుల వద్ద నుండి భూమి తీసుకుని నిరుద్యోగుల మరియు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని దారుణమన్నారు. కడప జిల్లా కు సంబంధించిన పారిశ్రామిక అభివృద్ధి, నీటిపారుదల ప్రాజెక్టులు, ఉక్కు పరిశ్రమ నిర్మాణం తదితర అంశాల పైన జూన్ 21 తేదీ నుండి 24 తేదీ వరకు బద్వేల్ లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్, పట్టణ కార్యదర్శి రాంప్రసాద్, సహాయక కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాగేంద్ర పాల్గొన్నారు.

## తల్లికి వందనం సూపర్ సక్సెస్

**విశాలాంధ్ర-రాయచోటి:** రూరల్ మండలంలోని చెన్నముక్క పల్లి గ్రామం, రాజుల కాలనీ నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "తల్లికి వందనం" పథకం సూపర్ సక్సెస్ అయిందని, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి యొక్క బ్యాంకు అకౌంట్‌లో ఒక్కో విద్యార్థికి 130 00 చొప్పున జమ చేయడం జరిగిందని టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వం లో కేవలం ఒక్క విద్యార్థి కి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చేవారు.. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా సరే అందరికీ ఈ "తల్లికి వందనం" పథకం అమలు చేశారు. మన ముఖ్యమంత్రి "నారా చంద్రబాబు నాయుడు" అని నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" పేర్కొన్నారు. ఈ "తల్లికి వందనం" పథకం అమలు చేయడం వల్ల రాష్ట్రం లోని నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపారని కూటమి ప్రభుత్వం మీద ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారు.రాష్ట్రం మొత్తం మీద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వం పని తీరును మెచ్చుకుంటున్నారు అని నాయకులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

## గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, చైర్మెన్

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని గాదెల గ్రామస్తుల ఆహ్వానం మేరకు,చిట్వేల్ మండలంలోని తుమ్మకొండ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గురువారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి సాయివికాస్ రెడ్డి తదితరులు గంగమ్మతల్లికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో భక్తిభావం పెరిగినప్పుడు గ్రామాలలో ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. దేవుని కార్యక్రమాలను ప్రజలు ఐకమత్యంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల రఘునాధరెడ్డి, తనయులు విశ్వనాథ్ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, యామల సిద్దేశ్వర, సింగమాల శరణ్, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

## వీరబల్లి మండలం అభివృద్ధికి సహకరించాలి

**- ఎంపీడీవోను కలిసిన టీడీపీ సీనియర్ నాయకులు**

**విశాలాంధ్ర-వీరబల్లి:** వీరబల్లి మండల అభివృద్ధికి సహకరించాలని మండల తెలుగుదేశం నాయకులు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ బాబు తెలుగు యువత అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ నాయుడు అన్నమయ్య జిల్లా సాధికార కమిటీ ఉపాధ్యక్షుడు తుమ్మగింజల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు దుర్గం ఆంజనేయులు ఎంపీడీవో జోహార్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబల్లి మండలం మారుమూల ప్రాంతమని ఈ మండలాన్ని అభివృద్ధి చేయడానికి సహకరించాలని గ్రామాలలో తాగునీటి సమస్యలపై నిఘావంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

**- డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్**

**విశాలాంధ్ర-రాయచోటి:** రాబోయే రోజుల్లో ఈ దేశానికి కాబోయే ప్రధాని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అని డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా రాయచోటి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు ప్రేమతో తినిపించుకొని హ్యాపీ బర్తడే టూ యు అంటూ పార్టీ శ్రేణులు అందరూ వారి కంఠంతో ఒకేసారి ఆలపించారు. రాహుల్ గాంధీ 100 పుట్టిన రోజులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరుడు న్యాయం పొందేందుకు, న్యాయం కోసం ఉద్యమాన్ని చేపట్టేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్ర చేసి దేశ ప్రజల గుండెల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ మాతృ సంస్థ అయినటువంటి బీజేపీకి కుల మతాలను రెచ్చగొట్టి కేంద్రంలో అధికారం ఎలా చేపట్టాలి అని ఆలోచన తప్ప ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆయన అన్నారు.కార్మిక కర్షక శ్రామిక హరిజన గిరిజన వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రతి ఇంటికి న్యాయం అనే హక్కు చేరేవరకు ఉద్యమానికి చేపట్టిన రాహుల్ గాంధీజీ దిగ్రేట్ అన్నారు. మోడీ కబంధహస్తాల నుంచి కాపాడే బాధ్యత జాతీయ కాంగ్రెస్ పార్టీపై ఉంది. రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధాని చేసుకోవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉంది. భారతదేశానికి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన అవసరం దేశ పౌరులపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ ధ్యక్షుడు బాబా సర్దార్, డిసిసి కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, డిసిసి కార్యదర్శి రవణమ్మ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ఖదీర్, చిన్నమండెం మండల అధ్యక్షుడు షబ్బీర్, రియాజ్, మహ్మదల్లి, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టి ఏడాది

**విశాలాంధ్ర-రాయచోటి:** రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించి "సుపరిపాలన మొదలై' నేటికి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న తరుణంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఆంధ్రప్రదేశ్ ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా మన్ననలు పొందుతూ ఏడాది పూర్తి చేసుకోని స్వచ్ఛమైన పాలనకు మార్గదర్శకుడిగా గ్రామీణ భారతాన్ని వికసింపజేసే విజ్ఞానశాఖలతో ప్రజల్ని కలిపిన మార్గసూచికన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా నేటికి ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజాస్వామ్యం లోని సారాంశాన్ని గ్రామ చైతన్యంలో బీజమట్టు ప్రతి ఇంటికి తాగునీటి హామీని వాస్తవంగా తీర్చిన నిఖార్సైన నాయకత్వానికి ఇది ప్రత్యక్ష సాక్ష్యమంటూ ఈ ఒక్క సంవత్సరం కాలంలో గ్రామ స్వయం పాలనకు నూతన దిశగా గ్రామీణ అభివృద్ధికి నూతన శకం పర్యావరణ పరిరక్షణకు స్పష్టమైన ప్రణాళికలతో సాంకేతికతను గ్రామాల దాకా తీసుకెళ్లే సంకల్పానికి శ్రీకారం చుట్టారని ప్రజల నమ్మకానికి నైతిక విలువలు జతచేసి అధికారాన్ని సేవగా మలచిన మన నాయకుడు పవన్ కళ్యాణ్ కి ఈ ప్రత్యేక సందర్భంలో హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

### ఘనంగా ఎమ్మెల్యే చైతు జన్మదిన వేడుక

**విశాలాంధ్ర-యర్రగుంట్ల:** కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్యరెడ్డి 44వ జన్మదిన వేడుక గురువారం ఎర్రగుంట్లలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో పుత్తా కుటుంబ సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీనియర్‌నాయకులు కె.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చిన్నవయసులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజాసేవలో నిమగ్నమైన పుత్తా చైతన్యకు భగవంతుని ఆశీస్సులు లభిస్తాయని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి జిల్లా అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయగలరని కె.శ్రీను అభిలషించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు గోపీ, భరత్‌రెడ్డి, నాని, బాబు, బయపురెడ్డి, రమాకాంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

**విశాలాంధ్ర-ఖాజీపేట:** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఖాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ చైర్మన్ గున్నంబాటి వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం కేక కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ జననాయకుడు రాజ్యాంగ పరిరక్షకుడు భారతీయులందరు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని కోరుకునే గొప్ప నేత కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత వయనాడ్ కేరళ ఎంపీ రాహుల్ గాంధీ అని అభివర్ణించారు. గురువారం 55వ జన్మదినం సందర్భంగా మా నాయకుడు రాహుల్ గాంధీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఖాజీపేట బస్టాండ్ కూడలిలో కేక్‌కట్ చేయడంతో పాటు అరటిపండ్లు పిల్లలకి చాక్లెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హాజీగౌస్ చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 112పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ మోహన్

**విశాలాంధ్ర-ఖాజీపేట:** ఖాజీపేట మండలం, కే బుడ్డాయి పల్లె గ్రామ సమీపానగల ఏపీ మోడల్ స్కూల్ నందు గురువారం ఖాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రామిశెట్టి మోహన్ స్కూల్లోని విద్యార్థులకు డైల్ 112 ఇంపార్టెన్స్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, పిల్లల మీద జరిగే అసాంఘిక కార్యకలాపాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బి వాటి పైన ఏ విధంగా ఎన్ అప్రమత్తంగా ఉండాలి అనే సూచనలు, సలహాలు అందించారు. మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు బీరం విద్యాసంస్థల ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర- ఖాజీపేట:** మండల పరిధిలోని బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణ ంలో జూన్ 21 తారీకు ఉదయం 8:45 నిమి షాలకు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘ నంగా నిర్వహిం చబడుతుందని భారతీయ జన తా పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బా రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీరం సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాదాపు 2000 మంది విద్యార్థులు యోగా ప్రదర్శనలో పాల్గొనబోతు న్నారన్నారు. ప్రతి ఒక్కరి మద్దతుతో విద్యార్థులకు ప్రేరణ కలిగించేందుకు, ఈ మహత్తర కార్యక్రమానికి అందరూ తప్పకుండా హాజరై, విద్యార్థులను ఉత్సాహపరిచేలా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు.

## పంద్రా సురేష్ కుటుంబ సభ్యుల అద్వర్యంలో అన్నదానం

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** మండల కేంద్రం టౌన్ బలిజవీధిలో వెలసిన శ్రీ గంగమ్మతల్లి బత్యాల భవన్ నేతృత్వంలో గంగమ్మతల్లి దేవాలయం వద్ద భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు, ప్రత్యేక పూజలు చేసి 2వ గురువారం పంద్ర సురేష్ కుటుంబ సభ్యుల అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గంగమ్మతల్లి అనుగ్రహిస్తే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టాలని తన ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, శోడిశెట్టి భాస్కర్, చెన్నంశెట్టి బాలయ్య, జీవన్ కుమార్,పంద్రా రాంబాబు, ఉంగరాల సభాపతి, పోతురా జు సుమంత్ కుమార్,మాదా మణి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్యం ఉల్లాసం

**విశాలాంధ్ర-సుండుపల్లె:** తిమ్మాసముద్రం పంచాయతీ వడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగదినోత్సవం ముందస్తుగా అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి.కొండమ్మ, రెడ్డమ్మ, ఆయా సువర్ణ, ఏ.ఎన్.ఎం.మల్లేశ్వరి, ఆశా వర్కర్లు సుభాషిణి, అనిత, పాల్గొన్నారు.

## బద్వేల్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-బద్వేల్:** బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గురువారం బద్వేల్‌లోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 32 మంది లబ్ధిదారులకు రూ. 26,85,882 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపన్న హస్తం అందిస్తున్నారని, అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో సాయం అందిస్తున్నారు కావున ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రితేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధ్యాయుల కొరత తీర్చండి - కమిషనర్‌కు ఎస్‌టియు వినతి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:** కడప నగర పాలక పాఠశాలలో ఉపాధ్యాయు ల కొరతను తీర్చి విద్యా వాలంటీర్లను మంజూరు చేయాలని కడప నగరపాల క కమీషనర్ మనోజ్ రెడ్డినీ గురువా రం ఎస్టీయూ నగర శాఖ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్‌టియు నాయకు లు విన్నవిస్తూ గత కొన్ని సంవత్సరాలు గా నగరపాలక సంస్థ ఇస్తున్నటువంటి విద్యా వాలంటీర్ల ద్వారా ఎన్నో పాఠశాలలు ఉపాధ్యాయుల కొరత లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దారని ఈ విద్యా సంవత్సరం కూడా అలాగే విద్యా వాలంటీర్లను మంజూరు చేసి పాఠశాలను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కమిషనర్ గారు స్పందిస్తూ ఈ విద్యా సంవత్సరం కూడా విద్యా వాలంటీర్ అందిస్తామని అవసరమున్న చోట పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా వాలంటీర్ల జాబితాను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాష , ఎస్ టి యు రాష్ట్ర మునిసిపల్ కన్వీనర్ టీ. రవిశంకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సెల్లర్ జి. చెన్నకేసవ రెడ్డి ,ఎస్టియు రాష్ట్ర నగర శాఖ అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు సాదిక్, సంజీవ రాయుడు , జిల్లా నాయకులు బాబు పద్మాకర్, జిల్లా మునిసిపల్ కన్వీనర్ అనిల్ కుమార్, జిల్లా సి పీ ఎస్ కమిటీ సభ్యులు రాజగోపాల్ రెడ్డి,జిల్లా కార్యాదర్సులు నాజిబుల్లా,జుబైర్ ఆహమద్,సునీల్, నగర నాయకులు మరియు నగరపాలక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా ప్రజల మేలు కోరా!

**- నా అవినీతిపై విచారణ జరపించండి-రాచమల్లు**

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** తాను ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధిగా ప్రజల మేలు కోరానని, తాను అవినీతి చేసి ఉంటే ప్రభుత్వం మీది విచారణ చేయించుకోవాలని ఎమ్మెల్యే వరదకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆయన కుమారుడు కొండారెడ్డి నీతి నిజాయితీ పరులమని భుజాలు తడుముకుంటూ రాచమల్లు అవినీతిపై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు భూములు కబ్జా, మట్కా, గుట్కా, గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించే వాడినని అపద్ధాలు వల్లించడం వరదకే చెల్లు అన్నారు. చౌటపల్లెలో ఎస్సీ భూములను కబ్జా చేసినట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. అలాగే మైల వరం కాలువ ఆక్రమించుకున్నట్లు అపద్ధాలు వల్లించావు, తిమ్మయ్య కళ్యాణ మండపం సమీపంలో 3ఎకరాల 60సెంట్లు తక్కువగా అమ్మానని అన్నారు. ఏడాది కాలంగా అధికారంలో ఉన్న మీరు నా అవినీతిపై ఎందుకు సీబీఐ ద్వా రా విచారణ చేయించలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు అనిల్, మన్నేసత్యం, అంజి, నాగేంద్రా రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య పాల్గొన్నారు.

## సీపీఐ 22వ పట్టణ మహాసభలు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** సీపీఐ 22వ పట్ట ణ మహాసభలు ఈనెల 22, 23వ తేదీలలో స్థానిక పెన్నానగర్‌లోని పార్టీ కార్యాలయం లో జరగనున్నట్లు పట్టణ కార్యదర్శి పి.సు బ్బరాయుడు తెలిపారు. గురువారం స్థాణిక పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి పట్టణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలు జరుపుకొని గడిచిన మూడేళ్లలో ప్రజా సమస్యలపై జరిపిన పోరాటాలను చర్చించుకొని భవిష్యత్తు పోరాటాలకు నిర్ణయించుకొనేందుకు సీపీఐ మహాసభలు నిర్వహిస్తుందన్నారు. దశాబ్దాలు గడిచిన పట్టణం రాజకీయ నాయకుల నిర్లక్ష్యానికి గురవుతూనే ఉందన్నారు. ప్రభుత్వ బంజరు భూములు ఆక్రమణలు పెరిగిపోతున్నాయని పేదవాడికి జానెడు జాగా దక్కే పరిస్థితి ఎక్కడ లేదన్నారు. నియోజికవర్గ అభివృద్ధికి కీలకమైనటువంటి ఒక్క పరిశ్రమ కూడ ఈ పాలకులు ఏర్పాటు చేయ లేకపోయారంటే ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదన్నారు. ప్రతి ఏటా వేలాది మంది విధ్యార్థులు, యువత ప్రొద్దుటూరు నుంచి రాష్ట్రాలు దాటి ఉన్నత విద్యకై, ఉపాధి కోసం ఉద్యోగాల కోసం తరలిపోతుంటే నిలవరించె ఇక్కడ ఒక పరిశ్రమ లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ పట్టణ సమితి సభ్యులు గోపాలం రామకృష్ణ, వై.హరి, మచ్చా శ్రీను, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్‌లు పాల్గొన్నారు.

## 10వ తరగతి జనరల్ సైన్స్ మూల్యాంకణంలో లోపాలు

**- విద్యార్థిని తండ్రి రాజేంద్రప్రసాద్ ఆవేదన**

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** గత విద్యా సంవత్సరం 2024-25 నందు జరిగిన బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలలో భాగంగా సైన్స్ మూల్యాంకణంలో లోపాలు ఉన్నాయని విధ్యార్థిని నున్న గురు భవాణి తండ్రి రాజేంద్ర ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తన కూతురు నున్న గురు భవాణీ(రోల్ నెంబర్ 2524119584) 600మార్కులకు గాను 561మార్కులు సాధించిందని అయితే జనరల్ సైన్స్ సబ్జెక్టు పేపర్ బి నందు కేవలం 36మార్కులు రాగా విధ్యార్థిని తండ్రి రాజేంద్ర ప్రసాద్ మూల్యాంకనం పరిశీలనకు ఎస్ఎస్సీ బోర్డుకు 1100రూపాయలు జమ చేసి మార్కుల పున: పరిశీలన కోరారు. ఇదిలా ఉండగా ఎస్ఎస్సీ బోర్డు వెరిఫికేషన్ మరియు రికౌంటింగ్ ఆఫ్ మార్క్స్ నందు 'నో చేంజ్' అనగా మార్పుల నందు ఎటువం టి మార్పు లేదు అంటూ బోర్డు వారు సదరు విధ్యార్ధినికి పంపించారు. అయితే జనరల్ సైన్స్ నందు గురు భవాణి జవాబు ఇచ్చిన 17బి ప్రశ్నకు మూల్యాంకణం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూల్యాంకణం కొరకు తాము ధరఖాస్తు చేసుకున్నప్పటికి జనరల్ సైన్స్ సబ్జెక్టు నందు 17బి జవాబుకు ఎటువంటి మార్కులు ఇవ్వలేదని సదరు ప్రశ్నకు దాదాపు 11మార్కులు రావాలని మొత్తం 47మార్కులు తమ కుమార్తె గురు భవణాకి వస్తాయని ఆయన కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి తమ కుమార్తెకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని సౌకర్యాలను, శానిటేషన్ సౌకర్యాలు, వార్డుల యందు పర్యటించి అందిస్తున్న చికిత్సను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించి, రోగుల వద్ద డబ్బులు డిమాండ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, సూపరిండెంట్ డాక్టర్ శ్రీవాణి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## మలేరియాపై అవగాహన

**విశాలాంధ్ర - బద్వేలు:** బద్వేల్ మండలంలో తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వనంపుల సచివాలయం నంది పల్లె గ్రామం నందు మెడికల్ ఆఫీసర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మలేరియా మాసోత్సవం సందర్భంగా మలేరియా పై అవగాహన లార్వా పరిశీలన చేయడమైనది. ఈ కార్యక్రమం హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధనరావు మాట్లాడుతూ ఇన్ఫెక్టెడ్ దోమ కుట్టిడము ద్వారా వచ్చు మలేరియా, డెంగీ,చికెన్ గుణ్య మెదడు వాపు, ఫైలేరీయ మొ వ్యాప్తి చెందునని, నివారణకు పరిసరాల శుభ్ర ము ఉంచకవాలని, దోమలు కుట్టికుండ దోమ తెరలు వాడాలని , నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశం శుభ్రం గా ఇంట్లో వాడే వస్తువులను శుభ్రం గా ఉంచి, ప్రతి శుక్రవారం వారంకి ఒకసారి శుభ్రం చేసుకోని శుభ్రం గా ఉంచాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లోహెల్త్ అసిస్టెంట్ వి. జన్ధనారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోష్ణ ఏ ఎన్ యం లు రమాదేవి, దీపిక ఆశ వర్కర్లు 104 సిబ్బంది పాలుగోన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు మూడు డిఎలు చెల్లించాలి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్:** స్థానిక యస్ టియు ఆఫీస్ పొరుమామిళ్ళ నందు రీజియన్ కన్వీనర్ వి.వి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యస్ టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ య.సుబ్రమణ్యం మాట్లాడుతూప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం పై దృష్టి సారించి మూడు డి.ఎలను వెంటనే విడుదల చేయాలని పదకొండవ పి.ఆర్.సి కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలని, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ పరిధిలోని నాయ కులుచంద్రహస్ రెడ్డి ,బాలరాజు, చంద్ర శేఖర్, సుబ్బారెడ్డి, గుర వయ్య, రామక్రిష్ణారెడ్డి,వెంకట్రామయ్య, కస్తూరి శ్రీను వాసులు, రవీంద్రబాబు, పుల్లయ్య, ప్రదీప్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సత్కారం

**విశాలాంధ్ర-నందలూరు:** మండల కేంద్రంలోని నంద లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహి స్తు బదిలీపై వెళుతున్న ఉపా ధ్యాయులకు ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులు, హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర అధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బధిలిపై వెలుతున్న రౌఫ్ భాషా, రజిని, క్రిష్ణయ్య, సురేష్, మూర్తి,వర ప్రసాద్‌లను పూలమాల, శాలువతో సన్మనించారు. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతేశ్వరి జగదాంబ సరస్వతి పుణ్య స్మృతి దినోత్సవం

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా బ్రహ్మకుమారీస్ వారు గురువారం ఉదయం 6 గంటల నుండి 10.30 గంటల వరకు యోగా డే ను ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కడప ఓం శాంతినగర్ సేవాకేంద్రం నందు నిర్వహించారు. తదనంతరం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు, బ్రహ్మకుమారీ సంస్థ మొట్టమొదటి ముఖ్య ప్రశాసకురాలు మాతేశ్వరి జగదంబ సరస్వతి 60వ పుణ్య స్మృతిదినోత్సవాన్ని యోగా డే ను జరుపుకున్నారు. ఆంధ్రా, కర్ణాటక సబ్-జోన్ అదనపు ఇన్‌చార్జ్ రాజయోగిని బ్రహ్మకుమారి గీత దీది, బ్రహ్మకుమారి ఈశ్వరి అక్కయ్య, బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య, బ్రహ్మకుమారి నందిని అక్కయ్య, బ్రహ్మకుమారి కావ్య అక్కయ్యలు ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ దినేష్ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమమును ప్రారంభించారు. ఈశ్వరీయ జ్ఞానంను యధార్ధముగా గ్రహించి, ధారణచేసి యజ్ఞవత్సలందరికి అందించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారికి మాతేశ్వరి జగదంబ సరస్వతికి భక్తి శ్రద్ధలతో శ్రద్ధాంజలులు అలర్పించారు. బ్రహ్మవత్సలందరికి రాజయోగిని బిబికె గీత దీది ఈశ్వరీయ ప్రసాదము అందజేశారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**

**జిల్లాలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలి**

**సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్**

**విశాలాంధ్ర-పీలేరు:** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ 10వేల కోట్లు రూపాయలు కేటాయించాలని, జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లాలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ విభజించిన అన్నమయ్య జిల్లాలో లభించే ఖనిజ నిక్షేపాల ద్వారా పరిశ్రమల స్థాపన చెయ్యడానికి పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.అన్నమయ్య ప్రాజెక్టు 2021వ సంవత్సరంలో ఇసుక మాఫియా దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేశారు . జిల్లాలో నూతనంగా ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, జిల్లాలో వలసలు నివారించాలని కోరారు.హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి ప్రతి సంవత్సరం నీళ్ళు వదిలి అనుబంధ చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. గాలేరు నగిరి కాలువ పనులు ప్రారంభించాలని కోరారు.కడప -బెంగళూరు రైల్వే లైన్ ను రాయచోటి, మదనపల్లి మీదుగా ఏర్పాటు చేయాలని కోరారు. మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనిని వెంటనే పూర్తిచేసి మదనపల్లి పట్టణ ప్రజలకు త్రాగునీరు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో మామిడి, టమోటా, బొప్పాయి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బ శ్రీకాంత్ బాబు, ఏఐటియుసి నాయకులు శ్రీను, రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పివి రమణ, ఎన్ దాము, పి.మురలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-మదనపల్లి:** మదనపల్లి లోకసభ ప్రతిపక్షంబిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఎస్ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలలో రాహుల్ గాంధీ పాత్ర యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన చేపట్టిన పాదయాత్రతో దేశ వ్యాప్తంగా బడుగు బలహీన మైనార్టీల ముఖ్యంగా యువతకు ఉత్తేజపరిచి రాజకీయాలపై అవగాహన కల్పించారన్నారు. బిజెపి దుష్ట పరిపాల గురించి ప్రజలకు వివరించారన్నారు. చిన్న వయసులోనే ఎవరు చేపట్టినని భారత దేశ ఖ్యాతిని పెంచారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువత పాల్గొన్నారు

## పంచాయతీ అభిరుద్ధిపై సమావేశం

**విశాలాంధ్ర- పీలేరు:** పీలేరులోని పంచాయతీ అభిరుద్ధి పై సర్పంచ్ హబీబ్ బాషా అధ్యక్షతన గురు వారం సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో పీలేరు సర్పంచ్ పలు సమస్యలపై వర్కర్లని, అధికారులను ముఖాముఖంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే పీలేరు పంచాయతీ అభిరుద్ధి పధంలో నడిపిస్తానని పేర్కొన్నారు. తాగునీరు, నీటి సమస్య, వీధి లైట్లు, పారిశుధ్యం,తతితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, డిప్యూటీ ఎంపీడీఓ లతీఫ్ ఖాన్, వార్డుమెంబెర్ అభిద్, కాలేషాశ్రీనాథ్ రెడ్డి పీక్కు రమణ, మల్లికార్జున రెడ్డి, అభిద్, ఫర్మాష్ విక్టరీ వెంకటరమణ రెడ్డి, సచిన్ ఏ కాలేషాషాజహాన్, సాంబ శివ రెడ్డి నాగభూషన్ శానిటేరీ ఇన్స్పెక్టర్ నౌషాద్ పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా జాఫర్

**విశాలాంధ్ర-రామసముద్రం:** రామసముద్రం మండలం వ్యవసాయ అధికారిగా అనంతపురం జిల్లా కంబదురు మండలం నుండి.జాఫర్ బదిలీపైవచ్చారు ఇక్కడ పనిచేస్తున్న మోహన్ సాధారణ బదిలీలో భాగంగా చౌడేపల్లి కు బదిలీ అయ్యారు నూతన వ్యవసాయ అధికారి జాఫర్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ రాయితీలు ప్రజలకు తెలిసే విధంగా చేస్తానని పేర్కొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం

**విశాలాంధ్ర-మదనపల్లి:** మండలంలోని గుమ్మసంద్రం పంచాయతీ వడిగల వారి పల్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బాబా ఫక్రుద్దీన్ దురుసుగా ప్రవర్తించిన ఘటనపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆగ్రహం వ్యక్తం చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ ఉద్యోగి బాబా ఫక్రుద్దీన్ దాడి చేసిన బాధిత కుటుంబాన్ని గురువారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్వయంగా వారి స్వగ్రుహమైన గండువారిపల్లికి వెళ్లి అనురాధ ఆమె భర్త శంకర్ వారి అన్న నాగభూషణం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈనెల 18న శంకరప్ప మరియు ఆయన కుటుంబ సభ్యులు గ్రామ సచివాలయం కు వెళ్లి అక్కడ డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బాబా ఫక్రుద్దీన్ ను తల్లికి వందనం నగదు తమ ఖాతాలోకి రాలేదని అడగగా సదరు డిజిటల్ అసిస్టెంట్ వారిపై భౌతిక దాడి జరిగిన ఘటనపై మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తో విచారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని భౌతిక దాడి ఘటన వాస్తవమేనని నివేదికలో తేలిందన్నారు. సదరు డిజిటల్ అసిస్టెంట్ పై శాఖపరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అలాగే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడా జరగకుండా చూసుకోవాలని కింద స్థాయి అధికారులకు ఆదేశించారు. జరిగిన ఘటనపై గ్రామ ప్రజలు కూడా కలెక్టర్ కు వివరించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తాసిల్దార్ బావ జాన్ఎంపీడీవో కృష్ణవేణి సంబంధింత అధికారులు ఉన్నారు.

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-పీలేరు:** ఈ నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఇంటర్ విద్యాశాఖాధికారి (ఆర్ఐఓ )రాజశేఖరరెడ్డి అన్ని ప్రభుత్వ, ప్రవేటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంపురస్కరించుకుని యోగాంధ్ర - ఆరోగ్యాంధ్ర సాధన దిశగా యోగాసనాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.

## మర్రిమాకుల పల్లెలో ప్రపంచ సికిల్ సెల్ డే

**విశాలాంధ్ర-పీలేరు:** సికిల్ సెల్ అనీమియా సాధారణ రక్త పరీక్షల ద్వారా తెలుసుకునే గిరిజన తెగ ఆరోగ్య సమస్యల్లో ఒకటని పి. హెచ్. సి, తలుపుల వైద్యాధికారి డా:చంద్రశేఖర్ నాయక్ అన్నారు. గురువారం గూడరేవుపల్లి సచివాలయ పరిధి మర్రిమాకులపల్లి తండాలో ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా డే సందర్భంగా వ్యాధిపై అవగాహన మరియు ర్యాలీ డా: చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించారు. ముఖ్యంగా గిరిజన సముదాయంలో సికిల్ సెల్ అనిమియా ఒక దీర్ఘకాలిక వారసత్వపు జబ్బు అని, లక్షణాలను బట్టి వ్యాధి నిర్ధారణ చేసుకొని చికిత్స తో మెరుగు పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య,రెడ్డెప్ప ఏ.యన్.యం రెడ్డిబీ,సి హెచ్ ఓ,లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులే భావితరాల భవిష్యత్తుకు పునాదులు

**విశాలాంధ్ర-పీలేరు:** విద్యాసంస్కరణలో నూతన మార్పులు తీసుకొస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన కలికిరి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగు బాట చూపిన సర్వేపల్లి రాధా కృష్ణన్ (విద్యార్థి మిత్ర) కిట్లతో పాటు యూనిఫాంలు విద్యార్థులకు అందజేశారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజాధనంతో విద్యలో కూడా రాజకీయాన్ని చేర్చి విద్యార్థులకు ఇచ్చే నోటు పుస్తకాలు స్కూల్ బ్యాగులు తదితర కిట్లపై రాజకీయ ప్రేరేపిత జగన్ బొమ్మలు ముద్రణ చేసి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఆకర్షణీయమైన, రాజకీయ రంగులేని పాఠ్యపుస్తకాలు, బ్యాగు బెల్ట్ యూనిఫాంలు 2,279 రూపాయలు విలువ చేసే కిట్లకు కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలియజేశారు.విద్యార్థులే భావి తరాల భవిష్యత్తుకు పునాదులని, ఒక గొప్ప సంకల్పంతో విద్యలో విలువలు పెంపొందించేందుకు మంత్రి నారా లోకేష్ ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధురి తేజేష్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**విశాలాంధ్ర-పీలేరు:** హెరిటేజ్ ఫుడ్స్ ప్లాంట్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహిం చిన మధురి తేజేష్ ఆకస్మిక మరణంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం హెరిటేజ్ ఫుడ్స్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన గ్రూప్ మెడిక్లయిమ్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా మంజూరైన రూ.23.61 లక్షలు విలువైన ఇన్సూరెన్స్ చెక్కును, మధురి తేజేష్ తల్లి ఎం.గీత కి హెరిటేజ్ ఫుడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాంబమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ గోపాలకృష్ణ, రీజనల్ హెడ్ సర్వోత్తమ్ రెడ్డి, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, టెక్నో సర్వో ఇంచార్జి రామకృష్ణ, పీలేరు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విశాలాంధ్ర-మదనపల్లె:** భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేయనటువంటి అభివృద్ధిని సంస్కరణలను తన కష్టార్జితాన్ని 9.6 కోట్లు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాదిలోపే ప్రజల కష్టాల కోసం సాయం చేసిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ దేనని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్ ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి దోహదం చేస్తూనే సర్పంచ్, ఎంపీటీసీ లను తలెత్తుకునేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అమర నారాయణ, సద్దికూటి హరినాద్, మాలతి రమేష్, సందీప్ రెడ్డి,రమణా రెడ్డి, నరేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక లావాదేవిలపై మహిళలకు పూర్తి అవగాహన ఉండాలి

**విశాలాంధ్ర-రామసముద్రం:** ద్వాక్రా సంఘాలలో మహిళలకు ఆర్థిక లావా దేవీలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నమయ్య జిల్లా డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన రామసముద్రం మండల లోని చెంబకూరు గ్రామ సమాఖ్య నందు సంఘాల ఆర్థిక లావాదేవిల పైన సభ్యులకు అవగాహన పై పలు సూచన సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం మొబైల్ బుక్ కీపింగ్ 2.0 అనే కొత్త యాప్ నీ తీసుకొని రావడం జరిగిందనీ జిల్లాలో మొట్టమొదటిగా రామసముద్రం మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు సభ్యుల యొక్క ఆర్థిక లావాదేవీలు మార్చి నెల 31 2025 కి యాప్ లో అప్లోడ్ చేసి జులై ఒకటి నుంచి కొత్త యాప్ నందు లైవ్ మీటింగ్ చేయుటకు సిబ్బందిని కూడా సన్నద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి డిపిఎం ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్ డిపిఎం బ్యాంకు లింకేజీ డిపిఎం ఉన్నతి రామసముద్రం ఏపీఎం సాంబశివ మదనపల్లి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ క్లస్టర్ డిఎంజి సీసీలు సంఘమిత్రాలు సభ్యులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర-మదనపల్లె:** రక్తదానానికి యువకులు మహిళలు ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం అని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వరుస రక్తదాన శిబిరాల్లో నేడు మదనపల్లి బెంగళూరు బస్టాండ్ నందు రక్తదాన శిబిరం మరియు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్ల్ లాండ్ స్టీనర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కార్ల్ లాండ్ స్టీనర్ జయంతి ని ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ మొబైల్స్ గౌస్ ఆజం, మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్ర నాయుడు, సిబ్బంది కృష్ణ, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు బాచి, కమ్మల ఆనంద్, కిరణ్, గణేష్, అశ్విని, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల సర్కిల్ పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్:** వార్షిక తనిఖీలు భాగంగా పోరుమామిళ్ల, కలసపాడు, బి కోడూరు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల, కలసపాడు, బి కోడూర్, మండలాలలో క్రైమ్ రేటు తక్కువగా ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలు ర్యాష్ డ్రైవింగ్, యాక్సిడెంట్లు, ల్యాండ్ ఇష్యూస్, ల పైన శ్రద్ధ పెడుతున్నామన్నారు. సైబర్ క్రైమ్ అనేది అందరినీ వేధిస్తున్న సమస్య దానిలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తి నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లోన్‌యాప్‌ల ద్వారా సాఫ్ట్వేర్ ఇంజనీర్స్, ఇండస్టిస్ట్, ఉద్యోగస్తులు, ఇంజనీర్స్ వీటికి ఎక్కువగా మోసానికి గురవుతున్నారన్నారు. మహిళల పైన, పిల్లల పైన నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారిని నేరస్తులుగా గుర్తించి కఠినంగాశిక్ష పడే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రౌడీలు, మట్కా, గాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్, పేకాట ఆడే ఇలాంటి వారిని వారు ఎలాంటి వారైనా ఎట్టి పరిస్థితిలోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ శ్రీనివాసులు, ఎస్సైలు తిమోతి, కొండారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైవీయూ దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

**విశాలాంధ్ర-కడప వైవీయూ:** యోగివేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల ఫస్ట్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను డైరక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి ఉప సంచాలకులు డాక్టర్ ఎం శ్రీధర్ బాబుతో కలిసి విడుదల చేశారు. గురువారం విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్ లో ఫలితాలు విడుదల సందర్భంగా డైరెక్టర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ ఏడాది మార్చి 8 నుండి 13 వరకు నిర్వహించామన్నారు. వాటికి సంబంధించిన ఫలితాలను వెల్లడించారు. మొత్తం 8 విభాగాలలో ఎకనామిక్స్ (88.8 శాతం),ఇంగ్లీష్ (96.6శాతం), హిస్టరీ (66.6 శాతం), మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (100 శాతం) పొలిటికల్ సైన్స్ (100 శాతం), సైకాలజీ (100 శాతం), స్పెషల్ తెలుగు (86.3 శాతం) కామర్స్ (90.9 శాతం) ఫలితాలు వచ్చాయన్నారు. మొత్తం 144 మంది పరీక్షలు రాయగా అందులో 136 మంది ఉత్తీర్ణత సాధించారని ఇందులో 104 మంది ఫస్ట్ క్లాస్, 32 మంది సెకండ్ క్లాస్‌లో నిలిచారన్నారు. ఎనిమిది మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని వివరించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం సిబ్బంది టి. చంద్రశేఖర్ రెడ్డి, కె. రాజశేఖర్, ఎస్. జబీబుల్లా, కె. కనకరత్నమ్మ పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ వద్ద కార్మికుల సంబరాలు

- కార్మికుల గ్రేడ్‌లు పెంపు
- సమస్యలకు పరిష్కారం లభించిందంటూ హర్షం
- ఎమ్మెల్యే ఆది, ఇన్‌ఛార్జి భూపేష్, పర్యవేక్షకులు మధుకు కృతజ్ఞతలు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల:** స్థానిక అల్ట్రాటెక్ (ఐసీఎల్) సిమెంటు పరిశ్రమ వద్ద గురువారం కార్మికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఇక్కడ గత రెండు వారాలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించిన విషయం అందరికీ తెలిసిందే. బుధవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు, కార్మిక నేతల మధ్య జరిగిన చర్చలు ఫలప్రదం కావడంతో గురువారం వీరు ఎన్డీఏ కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి సారధ్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తప్పెట్ల మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల దినసరి వేతనాల గ్రేడ్లు పెంచేందుకు యాజమాన్యం సమ్మతించిందన్నారు. అలాగే ఎర్రగుంట్ల, చిలమకూరు పరిశ్రమల కాలనీల్లోని పాఠశాలలు, వైద్య శాలలు పునఃప్రారంభించడం, సమీప గ్రామాల్లో ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య శిబిరాల నిర్వహణకు అంగీకరించిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఓమారు ఎర్రగుంట్ల మున్సిపల్ కార్యాలయంలో జమ్మలమడుగు ఆర్డీఓ సమక్షంలో కార్మిక నేతలు, పరిశ్రమ ప్రతినిధులు సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేసేలా తమ మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని మధు వివరించారు. పరిశ్రమ మైన్స్ ముద్దనూరు ప్రధాన రహదారి వద్ద నుండి కదిరివారిపల్లె వరకు వీధిదీపాల ఏర్పాటుకు అంగీకారం కుదిరిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ఆరు మాసాల్లో మరోమారు గ్రేడ్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని యాజమాన్యం కలెక్టర్‌కు హామీ ఇచ్చినట్లు తప్పెట్లవివరించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్‌కు మధుతో పాటు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమ ప్రారంభం నాటి నుండి నిన్నటి ముగింపు వరకు ఉద్యమానికి బాసటగా నిలిచిన సమీప గ్రామాల ప్రజలు, ఎన్డీఏ కూటమి శ్రేణులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బాధ్యులు భూపేష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తప్పెట్ల మధును కార్మికులు దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం వారు తమ విధులకు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్: టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

**విశాలాంధ్ర-పులివెందుల:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి పలు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని అధికారులను ఆదేశించారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

**విశాలాంధ్ర-ముద్దనూరు:** ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలని జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని సి.ఐ దస్తగిరి ని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలాగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ శ్రీనివాసులు కానిస్టేబుళ్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గండి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయండి: ఎంపీ అవినాష్ రెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లి:** చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు. గండి క్షేత్రాన్ని గురువారం ఆయన వైసీపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వీరాంజనేయ స్వామి వారిని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం గండి నూతన ఆలయ పునః నిర్మాణ పనులను వైయస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో కండిక్షేత్రం ఒకటి అన్నారు. స్వయంగా శ్రీరాముడు తన బాణంతో గండి ఆంజనేయ స్వామి ప్రతిమను మొలిచిన్నట్లు చరిత్ర చెబుతోంది అన్నారు. సజీవంగా ఉన్న ఆంజనేయ స్వామి మూలవిరాట్ దర్శనం కోసం శ్రావణమాసంలో లక్షల్లో భక్తులు వస్తుంటారని తెలిపారు ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ఆలయం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.28 కోట్లు మంజూరు చేసి 95 శాతం పనులు పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన మిగిలిన ఐదు శాతం పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ విషయమై పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత నాలుగు శ్రావణమాసాల నుండి భక్తులకు మూలవిరాట్ దర్శనం కల్పించడం లేదన్నారు. పూర్తయిన ఆలయాన్ని ప్రారంభించి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్ట చేయకపోవడం ఎంతవరకు కరెక్ట్ అనే ప్రశ్నించారు. మహా కుంభాభిషేకం చేయడానికి మరో 10 కోట్లు అవసరం ఉంటుందని, ఆలయ అధికారులు దేవాదాయ శాఖ కమిషనర్ ను కోరినా స్పందించడం లేదన్నారు. వైసిపి అధినేత జగన్ ఇప్పటికే సిజిఎఫ్ గ్రాంట్ కింద సుమారు రూ. 28 కోట్లు ఇచ్చారన్నారు. ఇక ఇచ్చే ప్రసక్తి ఉండదనీ, ఆలయానికి వచ్చే ఆదాయంతో పూర్తిచేసుకోండని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుందన్నారు. భక్తులు కానుకలు ఇవ్వాలంటే విగ్రహ ప్రతిష్ట జరిగి స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉండాలన్నారు. ఎక్కడ ప్రస్తుతమున్న పాలకమండలి సభ్యులకు మంచి పేరు వస్తుందోనని కూటమి ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని తెలిపారు. వచ్చే శ్రావణమాసంలోపు విగ్రహ ప్రతిష్టను పూర్తి చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

# పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

- ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న పనిగంటలకు విలువ ఇవ్వండి
- రాష్ట్ర ప్రభుత్వ తీరు మార్చుకోవాలి
- 20వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధర్నా
- కార్యక్రమాలను జిల్లాలో ఆశా కార్యకర్తలు జయప్రదం చేయండి
- ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ ఆశా కార్యకర్తలకు పిలుపు

**విశాలాంధ్ర- కడప రూరల్:** అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రాష్ట్రంలో 10 గంటలకు పెంచడాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి అధ్యక్షురాలు మరియమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచిపెట్టుబడిదారి వర్గాలకు ఊడిగం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సమర్థిస్తూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం తీసుకున్న పది గంటల పని విధానాన్ని తక్షణము ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే స్కీమ్ వర్కర్ల లో పనిచేస్తున్నటువంటి ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు పని ఒత్తిడితో అనారోగ్యానికి గురై మరణాల బారిన పడుతున్నారని అన్నారు. అమెరికా దేశం చికాగో నగరంలో పనిగంటల కోసం ప్రాణాలు అర్పించిన వేలాది మంది కార్మికుల ప్రాణ త్యాగాలకు విలువనివ్వకుండా త్యాగాలు చేయని వారికి ప్రాణ త్యాగాల విలువ తెలియదన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం 10 విధానాన్ని ఉపసంహ రించు కోవాలని డిమాండ్ చేశారు. 20వ తేదీ పని గంటల పని దినాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఏఐటీయూసీ నాయకులతో కలిసి నిరసన ధర్నా కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా నాయకురాలు ఒంటిమిట్ట సరస్వతి తదితరులు పాల్గొన్నారు.